సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబరుకు వాట్సాప్ చేయండి
91829 05602
నంబర్‌లో సంప్రదించండి

క్లుప్తంగా

నేటి నుంచి క్రీడా పోటీలు

సీతంపేట: విశాఖ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 14 నుంచి 17 ఏళ్ల వయసు గల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్ హెచ్ఎం శాంతికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో మండల స్థాయి, 22, 23 తేదీల్లో నియోజకవర్గ స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. 25వ వార్డు సీతంపేట మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తామని, ఎన్‌జీజీవోస్ కాలనీ జీవీఎంసీ హైస్కూల్ మైదానంలో పోటీలు జరుగుతాయని చెప్పారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, టెన్నీ కాయిట్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ పోటీల్లో సీతమ్మధార మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని ఆమె కోరారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

రూ.2.16 లక్షల స్వాధీనం

మర్రిపాలెం: పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని కంచరపాలెం ఐదో పట్టణ పోలీసులకు అప్పగించారు. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలిలా.. బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన సమాచారం మేరకు 11 గంటల సమయంలో కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పోస్టాఫీస్ ఎదురుగా (పౌడర్ కోటింగ్ స్టీల్‌గ్రిల్స్ కంపెనీలో) దాడులు నిర్వహించి అక్కడ పేకాటాడుతున్న ఆరుగురిని పట్టుకుని స్టేషన్‌కు అప్పగించారు. వారి వద్ద నుంచి రూ.2,16,340 స్వాధీనం చేసుకున్నారు.

74 మందికి పింఛన్ల మంజూరు



లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డులో 74 మంది లబ్ధిదారులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సూచనలతో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ గురువారం మధురానగర్ సచివాలయంలో లబ్ధిదారులకు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీడీ దుర్గాప్రసాద్, సచివాలయ అడ్మిన్లు, సెక్రటరీలు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్రీస్తును ఆరాధిస్తూ ప్రత్యేక ప్రార్థనలు



వాక్య సందేశమిస్తున్న పాస్టర్ కామినాయుడు

సీతంపేట: గాడ్ మెస్సీయా సంఘం వ్యవస్థాపకుడు, పాస్టర్ జి.కామినాయుడు ఆధ్వర్యంలో గురువారం అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్‌లోని సంఘ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక వాక్యం, సందేశం ఇచ్చారు. స్థానిక క్రీస్తు ఆరాధకులు, సంఘ సభ్యులు పాల్గొని గీతాలు ఆలపించి, ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి క్రైస్తవులకు కామినాయుడు భోజనం వడ్డించారు.

శ్రీ భూసమేత విజయ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం
దేవాదాయ - ధర్మాదాయ శాఖ, అయ్యప్ప నగర్, మర్రిపాలెం, విశాఖపట్నం-18.
ఎల్ ఆర్.నెం.30/2023, తేది.14.09.2023
టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన
[illegible] తేది.25.09.2023వ సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు లోపుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. [illegible] మధ్యాహ్నం 3 గంటలకు [illegible]

క్ర. సంఖ్య	వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు
1.	[illegible] సరఫరా	తేది.01.10.2023 నుండి తేది.30.09.2024 వరకు	రూ. 10,000/-	రూ. 200/-
2.	[illegible]	తేది.01.10.2023 నుండి తేది.30.09.2024 వరకు	రూ. 5,000/-	-

మిగతా వివరములు కార్యాలయములో సంప్రదించవలెను (ఫోన్.9493605573, 7995530528)
సం/- పి.సత్యనారాయణ మూర్తి, కార్యనిర్వహణాధికారి

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ నార్త్
8309817091

మట్టి విగ్రహాలకు డిమాండ్

- ముందే అడ్వాన్స్‌లతో జోరుగా విక్రయాలు
- వినాయక చవితి ఉత్సవ ఏర్పాట్లలో బిజీగా యువత




వినాయక విగ్రహాలకు తుది మెరుగులు దిద్దుతున్న, పంచె కడుతున్న కళాకారులు

సీతంపేట: వినాయక చవితి పండగ సమీపిస్తుండటంతో పూజలందుకోడానికి గణనాథులను విభిన్న రూపాల్లో తీర్చిదిద్దే పనిలో కళాకారులు నిమగ్నమయ్యారు. పర్యావరణానికి హాని కలగని రీతిలో వేడుకలు నిర్వహించడానికి యువత పందిళ్లు వేసే పనిలో బిజీగా ఉన్నారు. గతేడాది కంటే ఈసారి వీధుల్లో గణపతి మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో మట్టి వినాయకులకు డిమాండ్ పెరిగింది. కోల్‌కత్తాకు చెందిన కళాకారులు నగరంలోని అక్కయ్యపాలెం చిన్నూరు, రామచంద్రానగర్ ఆర్చి వద్ద, శంకరమఠం పక్కన మట్టి విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. నాలుగడుగుల ఎత్తు నుంచి 15 అడుగుల ఎత్తయిన మట్టి విగ్రహాలను వివిధ రూపాల్లో తయారు చేసి విక్రయిస్తున్నారు. రెండు నెలల ముందు నుంచే కళాకారులు నగరానికి వచ్చి విగ్రహాలు రూపొందించడం మొదలుపెట్టారు. ఉత్సవాలు నిర్వహించే యువత ముందుగానే అడ్వాన్స్ చెల్లించి తాము కోరుకున్న సైజు, రూపంలో విగ్రహం తయారు చేయాలని ఆర్డర్లు చేశారు. మరికొంత మంది కాన్సెప్ట్ చెప్పి దానికి తగినట్టు విగ్రహాలు రూపొందించాలని కోరారు.

చాలా మంది వస్తున్నారు..

ఈ ఏడాది వినాయచ చవితి ఉత్సవాలు మంచి జోరందుకున్నాయి. డిమాండ్ ఎక్కువగా ఉందని, ముందే అడ్వాన్సులు ఇవ్వడంతో పూర్తిగా అమ్మకాలు జరిగాయని విగ్రహ తయారీదారులు చెబుతున్నారు. విగ్రహాలు కావాలని చాలా మంది వస్తున్నా లేవని చెప్పడానికి చాలా బాధగా ఉందని అంటున్నారు. చిన్నూరు వద్ద విగ్రహాల తయారీదారుడు గౌతమ్ సమంత మాట్లాడుతూ ఈ ఏడాది 94 విగ్రహాలు 4 అడుగుల నుంచి 12 అడుగుల వరకూ తయారు చేశామని, అన్నీ అమ్మకం అయినట్టు తెలిపారు. రామచంద్రానగర్ విగ్రహాల తయారీదారుడు పాల్ మాట్లాడుతూ వంద విగ్రహాలు తయారు చేయగా.. అన్నింటికీ అడ్వాన్స్‌లు తీసుకున్నట్టు చెప్పారు. చాలా మంది కావాలని వస్తున్నా లేవని చెప్పి పంపేస్తున్నామన్నారు. శంకరమఠం వద్ద తయారీదారు పరిస్థితి కూడా ఇలాగే ఉంది. కోల్‌కత్తా నుంచి ప్రత్యేకంగా మట్టిని తీసుకొచ్చి గ్లోసీ ఫినిష్‌తో సుమారు 30 రకాలకు పైగా రూపాల్లో వినాయక విగ్రహాలను రూపొందిస్తున్నామని కళాకారులు తెలిపారు.

విగ్రహాలు దొరకడం లేదు



మేము బోయపాలెం నుంచి వచ్చాం. పదేళ్లుగా వినాయచ చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ప్రతి ఏటా ఉత్సవ రాట వేశాక విగ్రహానికి అడ్వాన్స్ ఇస్తాం. ఈ సారి కూడా ఉత్సవ రాట వేసి విగ్రహం కోసం పెదవాల్తేర్, ఉషోదయ, రైల్వే న్యూకాలనీ, అక్కయ్యపాలెం తిరిగాం. ఎక్కడికి వెళ్లినా విగ్రహాలు లేవంటున్నారు. అందరూ ముందే అడ్వాన్స్‌లు తీసుకుని అమ్మేశాం అంటున్నారు. ఏం చేయాలో తెలియడం లేదు.

– ఎం.రాంబాబు, బోయపాలెం, ఉత్సవ నిర్వాహకుడు

కళాకారులు బిజీ బిజీ

వినాయక విగ్రహాల తయారీలో నిమగ్నం



కంచరపాలెం: తొలి పూజలందుకోనున్న గణనాథుడి విగ్రహాల తయారీలో కళాకారులు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ నెల 18 నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవనున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్లగా కంచరపాలెం, తాటిచెట్లపాలెం, జ్ఞానాపురం, మర్రిపాలెం తదితర ప్రాంతాల్లో దేవతామూర్తుల విగ్రహాల తయారీయే జీవనోపాధిగా మలుచుకుని కళాకారులు జీవిస్తున్నారు. వినాయక చవితి, విశ్వకర్మ, దసరా వంటి పండగల సమయాల్లోలో ఈ ప్రాంతాల్లో విగ్రహాల తయారీ ఊపందుకుంటుంది. ఒడిశా, కోల్‌కతా, శ్రీకాకుళం, బరంపురం నుంచి వచ్చిన కళాకారులు ఇక్కడే స్థిరపడి తమ కళా నైపుణ్యంతో అద్భుతమైన ప్రతిమలు తయారుచేసి విక్రయిస్తుంటారు. 15 కుటుంబాలకు చెందిన దాదాపు 60 మంది కళాకారులు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఏడాదంతా వినాయక చవితి, దసరా ఉత్సవాల సమయాల్లోనే వీరి కడుపునిండేది. మిగతా సమయాల్లో కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. వినాయక చవితి సమీపించడంతో విగ్రహాల తయారీలో కళాకారులు నిమగ్నమయ్యారు. ఉత్సవ నిర్వాహకులకు వారు కోరినట్లు ప్రతిమలు తీర్చిదిద్ది అందించే పనిలో రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. కొంతమంది రంగులు అద్దుతుంటే, మరికొందరు విగ్రహాలకు దుస్తులు, ఆయుధాలు అమరుస్తున్నారు. ఇక్కడ తయారైన విగ్రహాలను నగరంలోనే కాక జిల్లాలోని వివిధ ప్రాంతాలకు, సమీప రాష్ట్రాలకు పంపిస్తుంటారు.



వినాయక చవితికి సిద్ధమైన గణనాథులు

ఎన్నో ఏళ్లుగా విగ్రహాలు చేస్తున్నా..



మాది ఒడిశాలోని ఓ మారుమూల గ్రామం. 40 ఏళ్ల కిందటే విశాఖ వచ్చేశాం. నా తండ్రి వద్ద నుంచి వారసత్వంగా విగ్రహాల తయారీ చేపట్టాను. కష్టమైనా, నష్టమైనా వీటిని తయారుచేస్తూ జీవిస్తున్నాం. నగరంలోని అనేక ప్రాంతాల్లో స్థలాలను అద్దెకు తీసుకుని విగ్రహాలు తయారు చేస్తున్నాం.

– సుదీర్‌పాల్, ఒడిశా కళాకారుడు

వినాయక ప్రతిమల పంపిణీ



వినాయక ప్రతిమలు అందజేస్తున్న కె.కె.రాజు



భక్తులకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న కృష్ణారెడ్డి

సీతంపేట: అక్కయ్యపాలెం పాలబూత్ జంక్షన్‌లోని సమర్థ సద్గురు సాయిబాబా మందిరంలో షిర్డీ సాయిబాబా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ప్రతిమలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ముందుగా ఆలయంలో సాయిబాబాకు పూజలు చేశారు. కార్యక్రమంలో కొణతాల రేవతీరావు, పి.ఎల్.ఎస్.ఎన్.ప్రసాద్, హరిగోపాల్ శర్మ, పెంటకోట పార్థసారధి, మళ్ల సత్యనారాయణ, సరగడం నరసింగరావు, విల్లూరి పరంధామయ్య పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం

సీతమ్మధార: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని స్వాతి ప్రమోటర్స్ సంస్థ చైర్మన్ ఎం.కృష్ణారెడ్డి అన్నారు. నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వరస్వామి, అయ్యప్ప, షిర్డీ సాయిబాబా దేవాలయ ఆవరణలో మట్టి గణపతి విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో 50 వేల మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. సీతమ్మధార అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులకు అందించినట్లు చెప్పారు. ఆలయ సిబ్బంది వనజాక్షి, భక్తులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా హిందీ దివస్



ఆర్పీపేట హైస్కూల్‌లో పెయిటింగ్స్ ప్రదర్శిస్తున్న విద్యార్థులతో హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

కంచరపాలెం: రామ్మూర్తిపంతులుపేట జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు ఎస్.నిర్మల, జొన్నాడ రోహిణి నేతృత్వంలో గురువారం హిందీ దివస్ ఉత్సవాలను హెచ్ఎం ఆర్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల, రోహిణిలు మాట్లాడుతూ రాజ్య భాష హిందీ ప్రాధాన్యాన్ని వివరించారు.

విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యరూపకాలు, పెయింటింగ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధాన్ శ్రావణి, భవాని, వేదసాయి, శ్రావణి, కుష్బు, ప్రవల్లిక, అనుష్క, గీతిక, జ్ఞానేశ్వరి, ప్రణతి, మధుశాలిని, హారిక నవ్య, గీతా, మేఘన, సాయిగౌతమి, స్వాతి, దేవిక అఫ్షానాఖాన్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు.. అదిరిన ప్రదర్శనలు

మురళీనగర్: జాతీయ హిందీ దివస్ ఉత్సవాలు మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. హెచ్ఎం గాడేపల్లి బ్రహ్మాజీ పర్యవేక్షణలో విద్యార్థులకు హిందీ భాషలో వ్యాసరచన, వక్తృత్వం, పద్యపఠం పోటీలు ఏర్పాటు చేశారు. హిందీ టీచర్‌లు రేఖారాణి, కనక మహాలక్ష్మి, సరితశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందించారు.



మాధవధార జీవీఎంసీ హైస్కూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఆహార భద్రత కల్పించాలి



ధర్నాలో పాల్గొన్న సీపీఐ నాయకులు

సీతంపేట: నిత్యావసర సరకుల ధరలు తగ్గించి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నరసింహనగర్ రైతుబజార్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.వామనమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పెంచిన నిత్యావసర వస్తువులు, డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. వాహనదారులపై ఆర్థిక భారాలు వేసే జీవో నంబర్ 21 రద్దు చేసి రవాణా రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రావి కృష్ణ, కె.శ్రీనివాసు, సాయి కుమార్, చంద్రరావు, నాగరాజు పాల్గొన్నారు.

పర్యావరణ హితంగా వినాయక చవితి



కేఎస్ఎం గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎంకు వినాయక ప్రతిమను అందజేస్తున్న విశ్వనాథం

తాటిచెట్లపాలెం: వినాయక చవితి పండగ రోజున ప్రతి ఒక్కరూ ఇళ్లలో మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని మాజీ జెడ్పీటీసీ కంచిపాటి విశ్వనాథం నాయుడు పిలుపునిచ్చారు. రైల్వే న్యూకాలనీ జీవీఎంసీ, కేఎస్ఎం గర్ల్స్ హైస్కూళ్లలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో నేతృత్వంలో జీవీఎంసీ, ఏపీ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో గురువారం మట్టి గణపయ్యలను ఎలా తయారు చేసుకోవాలో చూపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాలకనుగుణంగా పర్యావరణ హితంగా వినాయక నవరాత్రులు జరుపుకోవాలని కోరారు. అనంతరం ఈ రెండు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మురళీనగర్: మర్రిపాలెం సెక్షన్ పరిధి ఎఫ్‌సీఐ 11 కేవీ ఫీడర్‌లో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-2 ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. భాస్కర్ గార్డెన్స్, ఎఫ్‌సీఐ పార్కు, శివనగర్, రామాలయం వీధి ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్



14వ వార్డులో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న కె.కె.రాజు, అనిల్‌కుమార్‌రాజు

సీతమ్మధార: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. జీవీఎంసీ 14వ వార్డు నర్సింహనగర్ సచివాలయం-1 (10 86251) పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్‌రాజుతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ విద్య, ఉపాధి, వైద్యం ప్రతి పేదవాడికి అందేలా సీఎం వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. మళ్లీ ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత, డైరెక్టర్ రాయుడు శ్రీను, సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, 14వ వార్డు నాయకులు సెక్యూరిటీ శ్రీనివాస్‌రాజు, బి.శ్రీను, కె.సత్యనారాయణ, షేక్ బాబ్జీ, ఎం.సునీల్, జీవీఎంసీ అధికారులు, సచివాలయం, వలంటీర్లు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



పుస్తక పఠనాన్ని ప్రారంభిస్తున్న అప్పలనాయుడు

మురళీనగర్: పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పొందగలమని గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు అప్పలనాయుడు అన్నారు. మురళీనగర్ మహిళలు, పిల్లల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమనేత గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర తిలక్‌గా పేరొందిన గాడిచర్ల దేశంలో గ్రంథాలయాల స్థాపన, అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. పత్రిక రచయితగా, సంపాదకుడిగా విశేషమైన సేవలు అందించారన్నారు. వారానికి కనీసం రెండు రోజులు విద్యార్థులను గ్రంథాలయాలకు వెళ్లేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పుస్తక పఠనానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. ముందుగా హరి సర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించారు. గ్రంథాలయ అధికారి వై.పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠకులు లక్ష్మి, స్రవంతి, సూర్యనారాయణ, దుర్గమ్మ పాల్గొన్నారు.

కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలకంరణలో భైరవ స్వామి

సీతమ్మధార: అమావాస్య సందర్భంగా గురువారం నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయంలో కొలువైన కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు రాజా స్వామి ఆధ్వర్యంలో ఉదయం పంచామృతాభిషేకం, భక్తుల నామ గోత్రాలతో పూజలు చేశారు. భక్తులు గుమ్మడికాయలో నెయ్యి దీపాలు వెలగించి స్వామి ముందు పెట్టి పూజలు జరిపారు.

24న విద్యార్థులకు పోటీలు

తాటిచెట్లపాలెం: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఈ నెల 24న తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ స్కూల్‌లో నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్రత్యేక ఇస్లామిక్ పోటీలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆ స్కూల్ కరెస్పాండెంట్ ఐ.భాస్కరరావు తెలిపారు. గురువారం స్కూల్‌లో ఈ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు 99081 86967, 73965 03362 నంబర్లలో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన

డాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి ఆలయంలో గురువారం ఘనంగా సహస్ర తులసిపూజ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కనకమహాలక్ష్మి దేవస్థానంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న శ్రావణలక్ష్మి పూజలు గురువారం 29వ రోజుకి చేరాయి. పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

పేడాడ రమణికుమారికి అభినందనలు



రమణికుమారిని అభినందిస్తున్న మాధవధార జర్నలిస్టు సంఘం సభ్యులు

మర్రిపాలెం: శ్రీకాకుళం అంబేడ్కర్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలిగా నియమితులైన వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారిని పలువురు అభినందించారు. 51వ వార్డు గాంధీనగర్‌లోని ఆమె నివాసంలో గురువారం శ్రీ మాధవ యువజన సమాజం(అడ్‌హాక్ కమిటీ) సభ్యులు, మాధవధార రైల్వే సంక్షేమ సంఘం సభ్యులు, మాధవధార జర్నలిస్టు సంఘం సభ్యులు, మహిళలు రమణికుమారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టరు పైడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



అలోక్ మండల్ మృతదేహం

సీతమ్మధార: డాబాగార్డెన్స్‌లోని ఓ రెస్టారెంట్‌లో పనిచేస్తూ, లలితా నగర్‌లో నివసిస్తున్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా.. ఒడిశా నుంచి వలస వచ్చి అక్కయ్యపాలెం లలితా నగర్‌లో ఉంటున్న అలోక్ మండల్ బుధవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. అతడి తమ్ముడు అజయ్ మండల్ ఇంటికి వచ్చి, విషయాన్ని గమనించి తలుపులు పగులగొట్టి చూడగా.. అప్పటికే అలోక్ మండల్ మృతి చెందాడు. ఈ ఘటనపై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. హెడ్‌కానిస్టేబుల్ కె.ఈశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు
Advt. Feature







సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వైజాగ్ నార్త్
9010810033
Office mail : sakshiadvtvsp@gmail.com